RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 37 | పేజీలు : 4 | శనివారం 8 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## నీటి కష్టాలకు భారత్‌పై నెపం..

- పాకిస్థాన్ అసలు రంగు బయటపెట్టిన నివేదిక!
- నీటి సంక్షోభానికి భారత్‌పై నెపం నెడుతున్న పాకిస్థాన్
- అసలు కారణం అవినీతి, అంతర్గత కుమ్ములాటలేనని తెలిపిన నివేదిక
- పహల్గాం ఉగ్రదాడి తర్వాతే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- భారత్‌కు వ్యతిరేకంగా పాక్ సైన్యం ప్రచార కుట్రలు పన్నుతున్నట్లు ఆరోపణలు
- పంజాబ్ వంటి ప్రావిన్సులు డ్యామ్‌లతో దిగువ రాష్ట్రాలను దెబ్బతీస్తున్న వైనం

## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

- నిమ్మల రామానాయుడు
- డీఎస్సీ నియామకాలను అడ్డుకోవడానికి వైసీపీ 356 పిటిషన్లు వేయించిందన్న నిమ్మల
- జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని మండిపాటు
- ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదో జగన్ చెప్పాలని డిమాండ్



అమరావతి

డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలను అడ్డుకోవడానికి గతంలో 356 పిటిషన్లు వేయించిన వైసీపీ, ఇప్పుడు నిరుద్యోగుల పేరుతో ఆందోళనలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. పాలకొల్లు నియోజకవర్గంలో రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. డీఎస్సీపై జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని, వారి కుట్రలకు ప్రభుత్వం తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. పదేళ్ల పాటు అభ్యర్థులు కష్టపడి కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సాధిస్తే, వైసీపీ మాత్రం స్వార్థ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. - మిగతా 3లో

## కఠినంగా మారిన కెనడా..

- వేలమంది భారతీయులను వెనక్కి పంపేసింది!
- ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో 3,323 మంది భారతీయులను బహిష్కరించిన కెనడా
- బహిష్కరణ జాబితాలో మెక్సికన్లను దాటి అగ్రస్థానానికి చేరిన భారతీయులు
- వలస నిబంధనల ఉల్లంఘన, వీసా మోసాలే ప్రధాన కారణం
- మరో 7,669 మంది ఇండియన్స్ బహిష్కరణ జాబితాలో ఉన్నారని అధికారిక డేటా వెల్లడి





## ప్రభుత్వం పాలనను గాలికొదిలేసింది

- రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు
- కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్
- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి
- రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు
- వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను విరుస్తామని హెచ్చరిక

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి

- చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు: చంద్రబాబు
- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం



అమరావతి

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు - మిగతా 3లో



## పొత్తులపై నిర్ణయం పవన్, బీజేపీ నాయకత్వానిదే

- పొత్తులపై జనసేన తెలంగాణ శాఖ కీలక వ్యాఖ్యలు
- తెలంగాణలో పొత్తులపై శంకర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- పొత్తు లేకపోతే జనసేన సొంతంగా పోటీ చేస్తుందని స్పష్టీకరణ
- తెలంగాణలో జనసేనకు ఆదరణ పెరుగుతోందని వ్యాఖ్య
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామన్న బీజేపీ

## రేవంత్ సర్కార్ సూపర్ స్కెచ్

- జీఎస్టీ విధానంలో మార్పులు..!
- పన్ను దొంగలకు ఇక దడే!
- పన్నులు కట్టకుండా తప్పించుకునే వ్యాపారులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం
- రాష్ట్రంలో జీఎస్టీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని భావన
- తద్వారా పన్ను ఎగ్గొట్టేవారికి చెక్ పెట్టడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూడా బోపేతం చేయవచ్చని ప్రభుత్వం అంచనా



హైదారాబాద్

తెలంగాణలో జీఎస్టీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంపై దృష్టి సారిస్తోంది. పన్ను ఎగవేతకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆధునిక సాంకేతికతను ఉపయోగించేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది. ఇదే అంశంపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ భారత ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్‌తో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. ఏఐ ఆధారిత వ్యవస్థ ద్వారా జీఎస్టీ అధికారులకు అవసరమైన సమాచారాన్ని వేగంగా అందించి, పన్నుల పర్యవేక్షణను మరింత కచ్చితంగా నిర్వహించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ ప్రక్రియ వల్ల వ్యాపార సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. భవన నిర్మాణ రంగంలో జరుగుతున్న పన్ను లీకేజీలను అరికట్టేందుకు - మిగతా 3లో



## పెద్ది కుటుంబానికి అండగా కేసీఆర్

- దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం: కేసీఆర్ నిర్ణయం
- ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి
- పిల్లల చదువు, ఆయన తల్లి బాగోగుల కోసం ఆర్థిక సాయం

## ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

- కాల్వలు తవ్వకుండానే అంకితమిచ్చారు
- రాజకీయాల కోసం ప్రాజెక్టుల అంశాన్ని బీఆర్ఎస్ తెరపైకి తెస్తోందన్న జూపల్లి
- పాలమూరు ప్రాజెక్టులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ
- పాలమూరు-రంగారెడ్డి పూర్తికాకుండానే జాతికి అంకితం చేశారని మండిపాటు



## మా ప్రభుత్వం వచ్చాక ఆ పాలసీ రద్దు చేస్తాం



- డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు జాగ్రత్త
- 10వేల ఎకరాలను ఎవరికో ధారాదత్తం చేయాలని చూస్తున్నారు
- బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక హిల్ట్ పాలసీ రద్దు చేస్తాం
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- "యాగాలు చేయొచ్చు కానీ.. ప్రభుత్వం కూడా తన బాధ్యతలు నిర్వర్తించాలి

శనివారం 8 ఆగస్టు 2026

సీమ వార్త

సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# అధైర్యం వద్దు.. అనారోగ్యానికి అండ సిఎమ్ నిధి..!!

....అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి అండ.

....53 మంది బాధితులకు రూ.33.16 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు.





**కళ్యాణదుర్గం, ఆగస్టు 8 సీమవార్త సాయంకాలం:**

అనారోగ్యంతో బాధపడుతున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో అర్హులైన ప్రతి బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక ప్రజావేదికలో శుక్రవారం టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ కన్వీనర్లు, మార్కెట్ యార్డు చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో 53 మంది బాధితులకు మొత్తం రూ.33,16,801 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై వివరించారు.వింత వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 50 వేల ఆర్థిక సహాయం.మెరుగని చికిత్సలకు - మిగతా3లో

# డ్రగ్స్‌కు దూరమైతే.. డ్రీమ్స్ నీ సొంతం!



సమాజ స్థాపనలో బ్రహ్మకుమారీల పాత్ర అభినందనీయం.

10 కోట్ల మందిని నాషా ముక్త్ భారత్ లో భాగం చేద్దాం.

.......వ్యసన రహిత యువత తోనే.....వికసిత్ భారత్ నిర్మాణం..!!

.....బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం.. పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్.

......-చెడు వ్యసనాలను వీడి.. దేశ నిర్మాణంలో భాగస్వాములు కండి.

......మత్తుకు బానిసలు కావద్దు.. వికసిత్ భారత్‌కు నిర్మాతలు కండి.

......యువత ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం...

.....మంత్రి సత్యకుమార్ యాదవ్..










## 16 వేల ఎకరాల్లో... 200 రైతుల భూముల్లో సోలార్.... రైతు గుండెల్లో దడ..!!

.... న్యాయం చేయాలంటూ ....బిజెపి రాష్ట్ర నేత విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన సోలార్ రైతులు.

.....సోలార్ భూసేకరణ సమస్యపై రైతులకు అండగా ఉంటాం.

.....బీజేపీ నేత యస్. విష్ణువర్ధన్ రెడ్డి



# వైసీపీ నేరగాళ్ల ముఠా..!!



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్... ....బీసీలను గండెల్లో పెట్టుకుంటున్నాం.

....ప్రజల ఆశలు నిలబెట్టుకుంటూ పాలిస్తున్నాం......కుర్చీ కోసమే జగన్ అరాచక యాత్రలు.

.....సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలి తీసుకుంటున్నారు. .....బాధిత కుటుంబాలను కాకుండా హంతకులకు పరామర్శ.

....జగన్ వయస్సూ అయిపోయింది... ఆయన పని కూడా అయిపోయినట్లేనా..?

.....గొడ్డలి పార్టీని భూస్థాపితం చేయండి...ప్రజలకు మంత్రి సవిత పిలుపు



**పుట్టపర్తి డెస్క్ (మంగళగిరి) ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల నుంచి ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు శ్రమిస్తుంటే, అధికారం కోసం తన క్రిమినల్ బ్యాచ్ తో జగన్ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలిపెడుతున్న నేరగాళ్ల ముఠా వైసీపీ అని తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీని పునాదులతో సహా భూస్థాపితం చేయాలని ప్రజలకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. పరిశ్రమలను ఆహ్వానిస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భావితరాల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేస్తున్నారన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు ఊరికే రావని, సీఎం చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలొస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టులు నిర్మిస్తూనే.. ఒకవైపు 'రైజింగ్ రాయలసీమ', మరోవైపు ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం

శనివారం
8 ఆగస్టు 2026

# దగా డీఎస్సీపై న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

**6 నుంచి 9 వరకు జరిగే నిరాహార దీక్షలో భాగంగా**

**మూడో రోజు దగా డీఎస్సీపై ప్రజా పోరాటం.**



**మడకశిర ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకత్వంలో జరుగుతున్న డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మడకశిర పట్టణ మున్సిపాలిటి నందు ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా మూడవ రోజు రిలే నిరాహార దీక్ష జరిగిందిఈరలక్కప్ప మాట్లాడుతూ డీఎస్సీ లో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిబిఐ ఎంక్వైరీ చేయించాలని ప్రభుత్వానికి సూచన నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రివర్స్మెంట్ వెంటనే బకాయిలు చెల్లించాలని కోరుతూ కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ దీక్షలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ.గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర వక్కలిగా విభాగ అధ్యక్షులు రంగేగౌడ్ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, మండల కన్వీనర్ కళ్ళుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, కన్వీనర్లు త్రిలోక్,స్టూడియో శ్రీనివాస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, మాజీ వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి అన్సర్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసింబేగ్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున, నియోజకవర్గ రాజ సెల్ అధ్యక్షులు శివన్న, పట్టణ ఉపాధ్యక్షులు గోపి,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఎస్ బాబు,మాజీ కోఆప్షన్ మెంబర్ ఫక్రుద్దీన్ భాష, మాజీ దీజ సెల్ కార్యదర్శి నాగరాజు,నియోజక వర్గం పబ్లిసిటి అధ్యక్షులు సికిందర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ రెడ్డి, అకంపల్లి నాగభూషణ రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘునందన్, పట్టణ బూత్ మేనేజర్ రవీంద్రారెడ్డి, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, పట్టణ కార్యదర్శి నరసింహస్వామి,మాజీ సర్పంచ్ శివగంగప్ప,పంచాయతీ అధ్యక్షులు అధ్యక్షులు నరసేగౌడ్, బాలకృష్ణరెడ్డి, వివిధ విభాగాల అధ్యక్షులు భోజీ,శివరాజ్, దివాకర్,చంద్రశేఖర్, విశ్వనాథ గౌడ, రవికుమార్, సికందర్,సుధాకర్, శివగంగప్ప, చాంద్ బాషా, నాగభూషణ్ రెడ్డి నరసింహులు నాగేంద్రప్ప, మల్లేషప్ప సుదర్శన్, వద్రపాల్యశీ మంజునాథ్, లక్ష్మీనారాయణ గౌడ, నరసింహమూర్తి, కార్యదర్శులు, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరవడం జరిగింది.

# డ్రగ్స్‌కు దూరమైతే డ్రీమ్స్ నీ సొంతం..!!





**ధర్మవరం, ఆగస్టు 08 సీమ వార్త సాయంత్రం.** వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడిపినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. "మనకు కావాల్సింది సిగరెట్ కాదు.. శిక్షణ; మద్యపానం కాదు.. మంచి భవిష్యత్తు; బీరు కాదు.. బ్రైట్ ఫ్యూచర్; గుట్కా కాదు.. మంచి గుర్తింపు; డ్రగ్స్ కాదు.. డ్రీమ్స్; నిషా కాదు.. నైపుణ్యం; వ్యసనం కాదు.. విజయం" అనే సందేశంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన "10 కోట్ల మందిలో మార్పు వచ్చే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం 1938లో ప్రారంభమై దాదాపు తొమ్మిది దశాబ్దాలుగా కేవలం ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా వ్యక్తి నిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణం కోసం విశేష సేవలు అందిస్తోందని మంత్రి కొనియాడారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా, అక్రమ రవాణాపై నిఘా పెంచడంతో పాటు వాటిని విక్రయించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో విద్యార్థులు తీసుకునే ప్రతిజ్ఞ కేవలం కార్యక్రమానికే పరిమితం కాకుండా జీవితాంతం ఆచరణలో ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ వంటి అత్యంత అవసరమైన సామాజిక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్న ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ధర్మవరం నిర్వాహకులు, సోదరీమణులు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశ భవిష్యత్తైన యువతను వ్యసనాల నుంచి కాపాడి, వారిని ఆరోగ్యవంతులుగా, నైపుణ్యవంతులుగా, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.నషా ముక్త్ యువతే వికసిత్ భారత్‌కు బలమైన పునాది అని, ప్రతి విద్యార్థి వ్యసనాలకు దూరంగా ఉండి తన కలలను సాకారం చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, డిఎస్పి బివి జగన్నాథ్ రాజు, నిర్వాహకులు సోదరి రాధా, సోదరి శారద, సోదరి కల్పన, గోపి సోదరుడు, బ్రహ్మకుమారి సోదర సోదరీమణులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యం వద్దు.. అనారోగ్యానికి అండ సిఎమ్ నిధి..!!

-మొదటిపేజీ తరువాయి



ఆదేశించారు.వింత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులు యస్విత శ్రీ, జైశ్విక శ్రీ వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే తనవంతుగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా విజయవాడ ఎయిమ్స్ అధికారులతో మాట్లాడి మెరుగైన చికిత్సలు అందించేలా సహాయపడాలని ఆదేశించారు.

**డీఎస్సీపై అసత్య ఆరోపణలు తగవు:-**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ డీఎస్సీ నియామక ప్రక్రియను ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని అన్నారు. ఎలాంటి వివాదాలు, కోర్టు కేసులు లేకుండా ఒకేసారి 16,500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అవమానించేలా ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు.తమ ప్రభుత్వ హయాంలోనే ఇప్పటివరకు పలు డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని, గత వైసీపీ ప్రభుత్వ కాలంలో డీఎస్సీ నియామకాలపై ప్రశ్నలు ఉన్నాయని ఎమ్మెల్యే విమర్శించారు.

**గత పాలనపై విమర్శలు:-**

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో మద్యం విధానం ద్వారా వచ్చిన నిధుల వినియోగంపై కూడా ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద విధులు నిర్వహించే పరిస్థితికి తీసుకెళ్లారని ఆరోపించారు. మద్యం ద్వారా వచ్చిన నిధులు తాడేపల్లి కేంద్రంగా వినియోగించబడ్డాయని విమర్శించారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో తాగునీరు, సాగునీటి సమస్యలకు గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. 2019--2024 మధ్య నియోజకవర్గ అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపలేదన్నారు. ఐదేళ్లపాటు కళ్యాణదుర్గం వైపు చూడని నాయకులు ఇప్పుడు రాజకీయ విమర్శలు చేయడం సరికాదని అన్నారు.

**ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించి భవనం నిర్మిస్తాం :-**

ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు, నాయకులకు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. మీడియా ప్రతినిధుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కళ్యాణదుర్గంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించి, ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణాన్ని కూడా చేసి పత్రికా స్వేచ్ఛకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. పేదలు, బలహీనవర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి బాధితుడికి సహాయం అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ కమిటీ, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొనగా కంబదూరు మండల కన్వీనర్ శివన్న వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## 16 వేల ఎకరాల్లో... 200 రైతుల భూముల్లో సోలార్.... రైతు గుండెల్లో దడ..!!



**నంబూల పూలకుంట ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.** నంబులపూలకుంట మండలంలో ప్రతిపాదిత సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సమస్యలను ఎదుర్కొంటున్న రైతులు తమ సమస్యలను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 200 మంది రైతులు శనివారం కదిరిలో యస్. విష్ణువర్ధన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, సోలార్ ప్రాజెక్టు కోసం ప్రతిపాదిత 16 వేల ఎకరాల్లో భూసేకరణ వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలు, న్యాయపరమైన అంశాలను వివరించారు. ముఖ్యంగా మర్రికొమ్మదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు తమ సమస్యలను ఆయనకు తెలియజేశారు. రైతులు వివరించిన సమస్యలను యస్. విష్ణువర్ధన్ రెడ్డి గారు సానుకూలంగా విని, వారి ఇబ్బందులను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, వారి సమస్యలకు న్యాయబద్ధమైన పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన సహాయ సహకారాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని పేర్కొన్నారు.సోలార్ ప్రాజెక్టు విషయంలో రైతుల ఆందోళనలు, అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రైతులు తమ సమస్యలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి తరఫున ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని యస్. విష్ణువర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు.రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని, రైతులకు అండగా నిలిచి, వారి సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు రాజేశ్, తిమ్మా రెడ్డి, ఉత్తమ రెడ్డి, సుదర్శన్, కోటగుల వెంకటేష్,బీజేపీ మండలం ప్రెసిడెంట్ బాబాజన్,తిరుమలనాయుడు, ఖాదర్ వలి, వెంకటేష్, నాగేష్ ,తదితర రైతులు పాల్గొన్నారు

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఏటా డీఎస్సీ వేస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట తప్పడమే కాకుండా... తన ఐదేళ్ల పాలనలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న జగన్ వెంటనే వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. చరిత్రలో 2 లక్షలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు.

## ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు..

తెలంగాణ తాగు, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ప్రాజెక్టుల అంశాన్ని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. జూరాలలో ఉన్న ప్రసుత నీటిమట్టంతో మొత్తం ఆయకట్టుకు నీరు అందించడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని తెలిపారు. పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాజెక్టులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని మంత్రి మండిపడ్డారు. రూ.80 వేల కోట్లు పట్టే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి, కనీసం కాల్వలు కూడా తవ్వకుండానే జాతికి అంకితం ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 68.5 శాతం వాటా రావాల్సి ఉండగా... కేసీఆర్ హయాంలో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకు మాత్రమే కేటాయింపులు జరగ్గా... ఏపీకి 512 టీఎంసీలు దక్కేలా చేశారని మంత్రి మండిపడ్డారు.

## రేవంత్ సర్కార్ సూపర్ స్కెచ్

-మొదటిపేజీ తరువాయి

పలు ప్రభుత్వ శాఖల మధ్య డేటా సమన్వయాన్ని బలోపేతం చేయాలని సమావేశంలో చర్చించారు. మున్సిపల్, రేరా, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల సమాచారాన్ని ఏఐ ద్వారా అనుసంధానం చేస్తే అక్రమాలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలాగే భారీ నిర్మాణాలు, కాంట్రాక్టు పనులకు అనుమతులు ఇచ్చే దశలోనే అవసరమైన నిర్మాణ సామగ్రి, దానికి సంబంధించిన పన్నుల అంచనాలను నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. దీంతో అంచనాలు, వాస్తవ వినియోగం మధ్య తేడాలను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది. మీసేవ, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి ప్రభుత్వ సేవలకు సంబంధించిన సమాచారాన్ని కూడా సమీకృత డేటా వ్యవస్థలో భాగం చేస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## వైసీపీ నేరగాళ్ల ముఠా..!!

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవిత తెలిపారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం

గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మంత్రి సవిత మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్, సంపూర్ణ మద్యపాన నిషేధం, రూ.3 వేల పెన్షన్ అంటూ ప్రజలను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. వచ్చేవారిని బెదిరించి, ఉన్న పరిశ్రమలను తరిమేసి రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందన్నారు.

బీసీలను గుండెల్లో పెట్టుకుంటున్నాం

బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్మోహన్ రెడ్డి వాడుకున్నారన్నారని మంత్రి సవిత మండిపడ్డారు. నాటి మహానాయకుడు నందమూరి తారక రామారావు కాలం నుంచి నేటి లోకేష్ వరకు టీడీపీ ఎల్లప్పుడూ బలహీన వర్గాలను గుండెల్లో పెట్టుకుని ఆదుకుంటోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ఈ రెండేళ్ల కూటమి సుపరిపాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం పరుగులు పెడుతోంది. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్నాం.

జగన్ కు సొంత పార్టీ కార్యకర్తలే పావులు...

శవయాత్రలు, పాదయాత్రల పేరుతో జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకునేలా రెచ్చగొడుతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ విషయాన్ని గ్రహించి అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.

జగన్ రెడ్డి పని అయిపోయినట్లేనా...?

వైసీపీ అనేది ఒక రాజకీయ పార్టీ కాదని, అది నేరస్తుల ముఠా అని మంత్రి సవిత మండిపడ్డారు. పలాసాలో పేద గొర్రెల కాపరి, నిరుపేద కుటుంబానికి చెందిన దానయ్య యాదవ్‌ను పొట్టనబెట్టుకుంటే, ఆ కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదన్నారు. పైగా హంతకులను కలిసి భరోసా ఇస్తున్నారన్నారు. 'చనిపోయిన వ్యక్తికి 44 ఏళ్లు దాటాయంటూ జగన్ అపహాస్యం చేయడం సరికాదన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అంబటి రాంబాబు, జోగి రమేష్ వయసెంత..మీ వయస్సు అయిపోయింది కదా... మీ పని అయిపోయినట్లేనా.. కుర్చీ ఎక్కడానికి, పదవులు అనుభవించడానికి మీ వయసులు సరిపోతాయా' అని ప్రశ్నించారు.

గొడ్డలి పార్టీని భూస్థాపితం చేయండి

బడుగు, బలహీన వర్గాలు అన్ని రంగాల్లో ఎదగడానికి తెలుగుదేశం పార్టీయే పునాది వేసిందని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రెండేళ్లలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి వేగవంతంగా సాగుతున్నాయన్నారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే, అలజడులు రేపే గొడ్డలి పార్టీ ని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలని మంత్రిసవిత పిలుపునిచ్చారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం
8 ఆగస్టు 2026

## మీ భూమి... మీ హక్కు కార్యక్రమంలో రైతులకు పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ...



**గాండ్లపెంట, ఆగస్టు 8 సీమ వార్త సాయంకాలం...** మీ భూమి... మీ హక్కు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని సోమయాజుల పల్లి గ్రామంలో రెవిన్యూ అధికారులు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ పాల్గొని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇక్కడి రెవెన్యూ గ్రామంలోని దాదాపు 313 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేసినట్లు తహసిల్దార్ నరసింహులు తెలిపారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ క్యూ ఆర్ కోడ్ కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల్లో రైతులకు సంబంధించిన వివరాలన్నీ ప్రభుత్వం పొందుపరిచినట్లు తహసిల్దార్ తెలియజేశారు. కావున రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా తెలియజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బాబూరావు, వీఆర్వోలు అమీనుల్లా, రమణ, కిష్టప్ప, సర్వేయర్ సంతోషి పలువురు తెదేపా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన డీఎస్సీ అక్రమాల నిరసన రిలే నిరాహార దీక్ష




**కళ్యాణదుర్గం, ఆగస్టు 8 సీమవార్త సాయంకాలం :** కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామకాల లో అక్రమాలు చోటు చేసుకున్నాయని నైతిక బాధ్యత వహించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కళ్యాణదుర్గంలో రెండవ రోజుకు చేరుకున్నాయి. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన శిబిరంలో పలువురు మండల కన్వీనర్లు మహిళా నేతలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ అక్రమాలలో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం లేదని అన్నారు. కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని సిబిఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రెండేళ్ల పాలనపై... ఇంటింటికి కూటమి ప్రభుత్వ ఫలాలు

**మస్కవంకపల్లిడ పెమన కుంటపల్లి తండాలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం నాయకులు**



**నల్లమడ ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.** నల్లమాడ మండలం మస్కవంకపల్లి, పెమనకుంటపల్లి తండాలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో "మన ఇల్లు -- మన భవిష్యత్ -- మన టీడీపీ" డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మసకవంకపల్లి లో 45 కుటుంబాలను, పెమనకుంటపల్లి తండాలో 45 కుటుంబాలను టిడిపి నాయకులు, కార్యకర్తలు.. ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సానుకూల అభిప్రాయం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ సలహాదారులు సోమ్లా నాయక్, రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు, టీడీపీ మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కొట్లో మంజూ రెడ్డి, సలాం ఖాన్, అరవింద్ బాబు, నాగే నాయక్, మాజీ డైరెక్టర్ ఎం నరసింహులు, రవీందర్ నాయక్ , మోతిలాల్ నాయక్ , నారాయణ నాయక్ , ధర్మానాయక్ ,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందుంది గొయ్యి... పడ్డావో ఇరుగుతుంది చెయ్యి.

**రాజీవ్ కాలనీ ప్రధాన రోడ్డులో ప్రమాదకరంగా గొయ్యి.**



**గోరంట్ల ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.** నిత్యం రద్దీగా ఉండే రోడ్డు లో ఇటీవల కొన్ని రోజుల క్రితం ఆ రోడ్డు లో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఆ గొయ్యి కి అతి సమీపంలోనే వందలాదిమంది విద్యార్థులు రాకపోకలకు ప్రధానమైన ప్రభుత్వ హైస్కూల్ గేటు ఉంది. ఆ గేటు ద్వారానే మొత్తం పిల్లలు రాకపోకలు తగ్గిస్తున్నారు. వాటికి తోడు ఆ గొయ్యి పక్కనే బీసీ హాస్టల్ సైతం అక్కడే ఉంది. ఇటు విద్యార్థులు అటు రాజీవ్ కాలనీ వాసులకు కీలకమైన ప్రధానమైన రోడ్డు లో పెద్ద గొయ్యి ఏర్పడడం వాటిని మరమ్మతులు చేసి పూడ్చడానికి ఇటు పంచాయతీ అధికారులు గాని అటు ప్రజాప్రతినిధులు గాని పార్టీ నాయకులు గాని ఏ ఒక్కరు చొరవ చూపకపోవడం తో నియర్ బై ఇప్పటికి ఆ గొయ్యి ప్రమాద ఘంటికలు మోగిస్తూనే ఉంది.ఆ రోడ్డున ప్రయాణించి ఏ ఒక్కరైనా ఆద మరచి ఆ గోతిలో పడితే ప్రాణాపాయం తప్పదు అనే తరహాలో ఉండడం భయాన్ని కలిగిస్తోంది. ఇప్పటికైనా అధికారులు గాని నాయకులు గాని స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఇటు విద్యార్థులు అటు కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## కోరేవాండ్లపల్లి పాఠశాలలో... 200 మందికి "మంచి పుస్తకాలు".

**సికింద్రాబాద్ కు చెందిన తార్నాక వాసుల దాతృత్యం.**




**గోరంట్ల ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.** తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ ప్రాంతంలో గల తార్నాక ప్రాంతానికి చెందిన కాకినాడ ఇంజనీరింగ్ అలుమిని ట్రస్ట్ ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అందజేసిన పుస్తకాలను పాఠశాల వర్ణం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి నేతృతంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రాముని గుడి ప్రాంతంలో ....శ్రీరామ్ ఆదేశాలు.

**.....విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు**



**ధర్మవరం,ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.** పట్టణంలోని 30వ వార్డు రాముని గుడి సమీపంలో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు ఇతర విద్యుత్ సమస్యలను పరిష్కరించారు. గత నెల 28న నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ వార్డులో పర్యటించిన సమయంలో స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ లైన్లకు చెట్ల కొమ్మలు అడ్డుగా ఉన్నాయని, రహదారి మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటం, కొన్ని విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, రహదారి సమస్యలు తదితర సమస్యలను పరిటాల శ్రీరామ్‌కు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశె సుధాకర్, టీడీపీ నాయకులు మాధవరెడ్డి, సదాశివ తదితరులు విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. అలాగే విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు, ఇతర సమస్యలను కూడా పరిష్కరించారు. సమస్యలను పరిష్కరించడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పరిటాల శ్రీరామ్‌కు, టీడీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టణ వీధులకు నూతన డ్రైనేజీలు

**భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన మండల కన్వీనర్ బాల కృష్ణ చౌదరి.**



**గోరంట్ల ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం** గోరంట్ల మేజర్ పంచాయతీ 4 వ వార్డు లో పంచాయతీ గ్రాంట్ నిధులతో 3 లక్షల అంచనా వ్యయం నూతన డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు గుత్తా బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ హాజరయ్యారు. మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పట్టణ వ్యాప్తంగా వీధి వీధికి డ్రైనేజీలు వేయాలన్న లక్ష్యంగా పనులు ప్రారంభిస్తున్నామని ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశమని కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తెలిపారు.ఈ కార్యక్రమంలో వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, నాగే నాయక్, గిరిధర్ గౌడ్,జయరాం, ఆజంతుల్లా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవి నాయక్, రామాంజనమ్మ, మాజీ వార్డు మెంబర్ నాగరాజు, డీలర్ రమేష్, కురవ మల్లికార్జున, ప్రతాప్ చౌదరి, ఉస్మాన్, వాల్మీకి సోమశేఖర్, రెడ్డి చెరువు కట్ట కుమార్, ఎస్ వి నారాయణ, మల్లేష్, కసిరెడ్డిపల్లి శంకర, మెకానిక్ అంజి, మాజీ వార్డ్ మెంబర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నేతలకు పాలాభిషేకం చేసిన నేతన్నలు




**సోమందేపల్లి ఆగస్టు 8 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ చిత్ర పటాలకు తెదేపా నాయకులు, కార్యకర్తలు, చేనేత కార్మికులు పాలభిషేకం చేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నేతన్న సేవా పథకం ద్వారా చేనేతలకు రూ "25 వేలు వేసినందుకు చేనేత కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు సాంప్రదాయంను కళ్ళకు చూపించే పట్టు చీరలు నేసే నేతన్నకు గుర్తింపు వచ్చిందని తమను గుర్తించి నేతన్న సేవ ద్వారా 25 వేలు వేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో నేతన్న సేవ లేకున్నా, మంత్రి సవిత చొరవతో ఈ పథకం ద్వారా రూ"25 వేలు నేతన్నకు వేసినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో నేతన్నకు అన్యాయం జరిగితే ఈ ప్రభుత్వంలో మాకు న్యాయం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాజీ కన్వీనర్ సిద్దలింగప్ప, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి,పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ, రామాంజి,ఆన్సర్ బాషా,శివశంకర్ యాదవ్, నాగరాజ్ యాదవ్,దేవాంగం సోమశేఖర్, డీలర్లు పెద్దకొడిపల్లి ప్రకాష్, బాలు, పరందమా, జనసేన నాగరాజు,జక్కా చంద్ర,ఉప్పర బాబయ్య, చలపతి, కొట్టాల్ మన్సూర్, బంగారు,నేతన్నలు నారాయణస్వామి, గోవింద్, రామకృష్ణ, వేణు, ఆచారి, నరసింహ, రాధా, చంద్ర, జనసేన వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తమ్మడేపల్లిలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం



**అమరాపురం ఆగస్టు 8 సీనువార్త సాయంత్రం** అమరాపురం మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామంలో శనివారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు భూత్ ఇంచార్జ్ శివలింగప్ప, సిద్దేశ్వర, శివన్న, హనుమంతరాయ తదితరులు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని టిడిపి సీనియర్ నాయకుడు శివలింగప్ప తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతి ఇంటింటికి అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు రాష్ట్రంలో చంద్రబాబు పాలన ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రికలను ఇంటింటికి అందజేసి ఎనిమిదో బూత్ పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈనెల 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

**..... సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు.**



**గోరంట్ల ఆగస్టు 8 సీమ వార్త సాయంత్రం.** ఈనెల 10న దేశవ్యాప్తంగా జరగనున్న జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పట్టణంలో షాదీ నందు శనివారం కార్మికులు అంగనవాడి టీచర్లుసమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు ఆధ్వర్యంలో జైల్ బరో కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికులు రైతాంగం సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ మరియు జిల్లా కేంద్రాలలో జైల్ బరో కార్యక్రమం జరుగుతుంది కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి లేబర్ కోట్ల రద్దు చేయాలి మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పునరుద్ధరణ చెప్పటాలన్నారు పరిశ్రమల కోసం రైతుల నుండి తీసుకున్న భూములు రైతులకు వెనక్కి ఇవ్వాలన్నారు జిల్లావ్యాప్తంగా ఉన్న చుక్కల భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు కార్మికులకు కనీస వేతనం అమలు కాలేదు అన్నారు మోడీ ప్రభుత్వానికి ముక్క తాడు వేసిన విద్యార్థి యువత ఉద్యమం మనకు స్ఫూర్తిదాయకం అన్నారు ఈనెల 10న జరుగుబోవు ఆందోళన కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు పారిశుద్ధ కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881